12

# ధనముగల పేద సంఘం

## (2:8-11)

ఏడు సంఘాల ఉత్తరాలను మనం రివ్యూ చేసినప్పుడు, నియమం ప్రకారం, వాటికి ఏడు విభాగాలున్నట్టు మనం చూచాం: (1) వందన వచనం, (2) యేసుని గూర్చిన వర్ణన, (3) సంఘమంతటికి మెప్పు, (4) సంఘమంతటికి శిక్ష, (5) హెచ్చరించి బెదిరించుట, (6) హెచ్చరిక, (7) వాగ్దానం. ఉత్తరాలలో రెండవ దానికే మనం వచ్చాం, కాని ముందుగానే మినహాయింపు ఉంది: స్ముర్న సంఘంపైన తప్పు లేదు, హెచ్చరించి, బెదిరించడం యిందులో లేదు. ఇంకొక సంఘం మీద కూడ తప్పు మోపబడలేదు: ఆ సంఘం ఫిలదెల్ఫియలో ఉంది.

ఇందును బట్టి ఆ రెండు స్థానిక సంఘాలు పరిపూర్ణమైనవని భావం కాదు. స్థానిక సంఘం మనుష్యులతో నిర్మింపబడింది - ఏ నరుడును పరిపూర్ణుడు కాదు (రోమా 3:23; యాకోబు 3:2; 1 యోహాను 1:8). తప్పు మోపబడనంత మాత్రాన క్రైస్తవులలో (అందరు కాకపోయినా) ఎక్కువ మంది తమ క్రైస్తవ జీవితాన్ని తీవ్రంగా తీసికొని దేవుని ఆనందింపజేయడంలో ప్రయాసపడుతున్నారని దాని అర్థం. 1 యోహాను 1:7 భాషను ఉపయోగించాలంటే, "వెలుగులో నడిచే" క్రైస్తవులతో ఈ రెండు స్థానిక సంఘాలు నింపబడ్డాయి.

ఇది నాకు ఆశ్చర్యంగా కన్పిస్తుంది. నేను పని చేసి ఆరాధించిన ఆర్కన్‌సాస్‌లోని జెడ్‌సోనియా స్థానిక సంఘమును గూర్చి నేను అతిశయపడుతున్నాను. మా సభ్యులలో ఎక్కువ శాతం దేవుని చిత్తాన్ని జరిగించడానికి ప్రయాసపడతారు - నేను కలిసియుండిన ఏ స్థానిక సంఘం కంటెను ఎక్కువ శాతమే అయ్యుండవచ్చు. అయినప్పటికి, మా సభ్యులలో నూటికి నూరుపాళ్లు సమర్పణతో కూడినవారని చెప్పలేం.[1] ఇతర స్థానిక సంఘాలలో లేనిది స్ముర్న, ఫిలదెల్ఫియ సంఘాల్లో ఉన్నదేమి? అని అడిగేలా యిది నన్ను చేస్తుంది.

ఈ ప్రశ్నను మనస్సులో నిలుపుకొని స్ముర్న (2:8-11), ఫిలదెల్ఫియ (3:7-13) సంఘాల రెండు ఉత్తరాలను పోల్చి చూడు: ఆ రెండింటిలో ఏ ఒక్కదానిపై ప్రభువు తప్పు మోపకుండునట్లు చేసి వాటిలో కామన్‌గా ఉన్నదేమి? ఈ ప్రశ్నకు జవాబును హృదయంలో ఉంచుకొని చెప్పడమే యిందులోని పాఠాల్లో ప్రాముఖ్యమైనది.

స్ముర్న సంఘానికి వ్రాసిన ఉత్తరం అన్నిటికంటె అతి చిన్నది, అయితే అత్యంత ప్రాముఖ్యమైన సందేశాలతో అది నింపబడింది.

### సంఘము (2:8ఎ)

ఉత్తరం యిలా ప్రారంభమౌతుంది: "స్ముర్నలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ..." (8ఎ వ.).

### పట్టణం

స్ముర్న, ఎఫెసుకు[2] ఉత్తరాన 40 మైళ్ల దూరంలో ఉంది, ఎఫెసుతో పోటీపడిన రెండింటిలో యిది ఒక పట్టణం. (పోటీపడే మరో పట్టణం పెర్గమము.) స్ముర్న సముద్రపు ఓడరేవు పట్టణం, వర్తక కేంద్రం. కొద్దిమందియైనా, బలంగా క్రైస్తవులకు విరోధులుగా ఉన్న యూదుల జనాభాగల పట్టణం.[3] ఇది సౌందర్యానికి ప్రసిద్ధిగాంచిన పట్టణం, "సౌందర్యములోను పరిమాణంలోను ఆసియాలో మొదటిది" అని నాణెముల మీద వర్ణించబడింది. ఆకర్షనియమైన ఆకాశతీరాన్ని బట్టి: కొన్నిసార్లు యిది "మకుట నగర మని" పిలువబడేది. పట్టణం చుట్టి వచ్చిన కొండ ఎత్తయిన ప్రభుత్వపు భవనాలచే ఎత్తుగా అలంకరించబడింది.

స్ముర్నలో అనేక గుడులున్నాయి, వాటిలో డియోనిసస్ అనే అన్యుల ఫలభరిత ప్రకృతి దేవత కూడ చేర్చబడింది. ద్రాక్షారసపు దేవతగా అది తెలియబడింది. (డియోనిసస్ పండుగను ఆచరించడానికి జరిగే కామాతురత కార్య కలాపాలను నీవు ఊహించవచ్చు.) ఈ పండుగ సందర్భంగా వసంతకాలం ప్రాణాన్ని పునర్జీవింపజేస్తున్నందున, విగ్రహా రాధనకు సంబంధించిన పూజారులు అర్థరహితమైన మరణ, సమాధి, పునరుత్థానముల సంతర్పణ జరుపుతారు. దీనిని జరిగించే పూజారులకు కిరీటాలు యివ్వబడతాయి.

స్ముర్న ఉత్సాహభరితమైన రోమీయుల స్వభావంగలది. క్రీ.పూ. 195 ప్రాంతంలో, రోమా దేవతకు గుడి కట్టబడింది. ఒక వంద సంవత్సరాల తరువాత, చల్లని శీతాకాలపు దాడి కాలంలో, రోమా సైన్యానికి వెచ్చని వస్త్రములు లేకపోగా, స్ముర్న పౌరులు తమ పై వస్త్రాలను విప్పి సైన్యానికి వారు పంపారు. క్రీ.శ. 26లో, ఎఫెసు, పెర్గమమునకు పైగా చక్రవర్తియైన తిబెరయ ఆరాధనకొరకు స్ముర్నను రోమా సెనెటువారు ఎన్నిక చేసికొన్నారు.

నేడు, స్ముర్న ఇజ్మీర్ అని పిలువబడి, ప్రాముఖ్యమైన పట్టణంగా నిలిచియుంది.[4] టర్కికి పశ్చిమ తీరాన ఇజ్మీర్ ప్రాముఖ్యమైన ఓడరేవు పట్టణమైయుంది, దాదాపు 20 లక్షలమంది జనాభాతో కూడినదైయుంది. టూర్ గ్రూప్‌తో ఆసియాలోని ఏడు సంఘాల ప్రాంతాన్ని నేను సందర్శించినప్పుడు, ఇజ్మీర్‌నే కేంద్ర స్థానంగా ఉంచుకొని పయనించాం. ప్రాచీన పట్టణపు శిథిలాలమీద క్రొత్త పట్టణం కట్టబడినందున పురావస్తు శాస్త్ర త్రవ్వకాలు ఎక్కువగా జరుగలేదు. ప్రాచీన రోమా కాలువలు యింకా నిదర్శనంగా ఉన్నాయి. ప్రాచీన మార్కెట్టు స్థలం తెరువబడింది.[5] ఆ స్థలంలో, స్ముర్నలోని సంఘపు ఉత్తరం యొక్క వాక్యాలుగల పెద్ద కంచు లోహపు ప్లేటు, ముస్లిముల ప్రాబల్యంగల టర్కి దేశంలో ఒక అసాధారణమైన జ్ఞాపకార్థ చిహ్నంగా ఉంది.

### స్థానిక సంఘము

స్ముర్న పట్టణాన్ని గూర్చి మనకు ఎక్కువగా తెలుసు కాని అక్కడ స్థానిక సంఘాన్ని గూర్చి మన ఎరుక పరిమితియై ఉంది. పౌలు ఎఫెసులో ఉన్నప్పుడు, అక్కడ సంఘం ఏర్పడియుండవచ్చు (అపొ. 19:10). స్ముర్నలో[6] ఉన్న క్రైస్తవుల మధ్య యోహాను శిష్యుడైన పాలికార్పు ఉన్నట్టు దైవప్రేరేపితము కాని రచయితలు అన్నారు.

## క్రీస్తు (2:8బి, సి)

వందన వచనం తరువాత, ఉత్తరంలో క్రీస్తును గూర్చిన వర్ణన ఉంది: "మొదటి వాడును కడపటివాడునైయుండి, మృతుడై మరల బ్రదికినవాడు ..." (8బి, సి వ.). 1వ అధ్యాయంలో దీపస్తంభముల మధ్య "మనుష్యకుమారునిపోలిన ఒకని" యోహాను చూచినప్పుడు (1:13), "చచ్చినవానివలె ఆయన పాదములయొద్ద" పడ్డాడు (1:17ఎ). అప్పుడాయన తన కుడిచేతిని అతని మీద ఉంచి అతనితో "ఇట్లనెను – భయపడకుము; నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి" (1:17బి, 18).

1వ అధ్యాయపు దర్శనంలో ఆ స్థానిక సంఘానికి ఎంతో ఎక్కువగా అవసర భాగం ఈ ఉత్తరంలో చేర్చబడింది. "మొదటివాడును కడపటివాడును జీవించువాడు" నని స్ముర్న సంఘం ప్రభువును గూర్చి వినవలసిన అవసరమేమి? 9వ వచనంలో "నీ శ్రమను ... నేనెరుగుదును" అని ప్రభువు అన్నారు. 10వ వచనంలో "నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము" అని ఆయన అన్నారు. "మొదటివాడును కడపటివాడును, మృతుడై మరల బ్రతికినవాడు" అని ఆయనను గూర్చి బాధింపబడుతున్న సంఘం వినవలసియుంది.

### నిలిచియుండువాడు

"మొదటివాడును కడపటివాడును" (8బి వ.) అనేది క్రీస్తు యొక్క దేవత్వాన్ని గూర్చి వ్యక్తపరచుతూ, దృశ్యంలోనుండి రోము దాటిపోయిన తరువాత ఆయన నిలిచియుంటారు. సమస్తం తన వశంలో ఉంచుకొన్నది ప్రభువే గాని రోము కాదు అనే సత్యం క్రైస్తవులు తెలిసికొనవలసియుంది.

### మృతినుండి లేపబడినవాడు

"మృతుడై మరల బ్రదికినవాడు" అనే మాటలు స్ముర్నలోని క్రైస్తవులకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగియున్నాయి (8సి వ.). ఆది భాషలో యిలా ఒత్తి పలుకబడినట్టు గ్రీకు పండితులనుండి మనం నేర్చుకుంటున్నాం: నేను "వాస్తవం*గా* చనిపోయినవాడును, మరియు వాస్తవం*గా* సజీవుడనైయున్నది నేనే." వారి ప్రకృతి దేవత యొక్క హాస్యాస్పదమైన మరణము, సమాధి, పునరుత్థానముల ఉత్సవాన్ని విగ్రహ సంబంధమైన పూజారులు కొనియాడుతున్నారు, అయితే వాస్తవంగా మృతులలోనుండి లేపబడినవాడు యేసే!

వారు తమ విశ్వాసం నిమిత్తమై చంపబడినా, మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు అధికారము తనకే ఉన్నట్టు స్ముర్నలోని క్రైస్తవులు ఎరగాలని యేసు కోరుకున్నారు (1:18బి చూడు). మనుష్యులు వారికి ఏమి చేయగలిగినా, దాన్ని ఆయన త్రిప్పివేయ శక్తిగలవాడు.

## మెప్పు (2:9, 10)

ఇది మనలను మెప్పునొద్దకు తెస్తుంది. ఈ చిన్న ఉత్తరంలో యిది ప్రధానమైయ్యింది. ఆయన అంగీకారపు వాక్కులు యిలా ఆరంభించబడ్డాయి: "నీ శ్రమను ... నేనెరుగుదును" (9ఎ వ.).[7] "శ్రమ" అనే పదం "కలిసి వత్తబడు లేక అణచబడు" అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది – ఒక పెద్ద బండ క్రిందనున్న దేనినైనా అణచివేసినట్టు. గోధుమలను పిండి చేయడానికి పెద్ద తిరుగటి రాళ్లను రోమీయులు ఉపయోగించడాన్ని ఈ పదం గుర్తు చేస్తుంది (మత్తయి 18:6) లేదా ఒలీవ నూనెను తీయడానికి పెద్దవైన రోలర్స్‌ను ఉపయోగించినట్టు – స్ముర్నలోని క్రైస్తవులు తీవ్రమైన మానని ఒత్తిడి క్రింద ఉండిపోయారు. వారినుండి ప్రాణం పిండివేయబడుతుంది.

ప్రభువైన యేసు యింతకు ఏమంటున్నారంటే – "నీవు ఏ ఒత్తిడి క్రింద ఉన్నావో నేనెరుగుదును. నీవు హింసింపబడుతున్నావు, మీ పేర్లు దూషణ పాలగుతున్నాయి. మీలో కొందరు మీ కుటుంబాలనుండి దూరం చేయబడ్డారు. మీలో కొందరు మీ ఉద్యోగాలను పోగొట్టుకున్నారు, మరియు మీ పిల్లలు ఆకలిగొంటున్నారు. మీలో ఎక్కువ మంది చెరసాల పాలు కానున్నారు, కొందరైతే చంపబడనున్నారు. ఇది కష్టమని నేనెరుగుదును!"

"ఎరుగుదును" అనే మాట మామూలుగా తెలిసికొనడం అని అర్థమిచ్చే పదంనుండి తర్జుమా చేయబడలేదు, కాని గ్రహింపు కలిగియుండడాన్ని సూచిస్తుంది. క్రిందికి అణగద్రొక్కబడడమంటే ఏమో క్రీస్తువారికి బాగా తెలుసు. గెత్సేమనే తోటలో ("గెత్సేమనే" అంటే "oil press" నూనె గానుగ), తన మనస్సులోను, ఆత్మలోను పట్టువీడని ఒత్తిడి, "తండ్రీ, నీ చిత్తమైతే యీ గిన్నె నాయొద్దనుండి తొలిగింపుము ..." అని విలపించేలా ఆయనను చేసింది (లూకా 22:42ఎ)!

నీవు నేను శ్రమలను అనుభవిస్తున్నప్పుడు, ఒత్తిడి క్రింద నలిగిపోతున్నట్టు మనం ఫీలైనప్పుడు, యేసు ఎరుగును. ఆయన ఎరుగుతారు, ఆయనకు గ్రహింపు అవుతుంది (హెబ్రీ. 4:15).

ఈ "అణచబడడం" అనేది అనేక రూపాలుగా ఉండవచ్చు. స్ముర్నలోనైతే అది రెండు విధాలుగా వ్యక్తపరచబడింది.

### పేదలే (కాని ధనవంతులు)

ఈ క్రైస్తవులు పేదవారు. "నీ దరిద్రతను[8] నేనెరుగుదును" అని యేసు అన్నారు (9ఎ వ.). క్రైస్తవులైనప్పుడు వారిలో కొందరు పేదవారైయుండవచ్చు (1 కొరింథీ. 1:26–29). తక్కినవారు సువార్తకు విధేయులైనప్పుడు ఆస్తులుగలవారు, ఎంతగా ఒత్తిడికి లోనౌతున్నారంటే, త్వరలోనే వారు తమ ఆస్తులు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు.[9] దారిద్ర్యత అంటే ఏమిటో ప్రభువైన యేసుకు తెలుసు: "మీ నిమిత్తము దరిద్రుడాయెను" (2 కొరింథీ. 8:9).

అయితే ఆయన బహు ఆశ్చర్యకరమైన సత్యాన్ని చేర్చారు: "(అయినను నీవు ధనవంతుడవే)" (9బి వ.). వారు తమ నిమిత్తము విచారించ పనిలేదు. ఎందుకంటే, ఏది ప్రాముఖ్యమయ్యిందో దాని విషయంలో వారు ధనవంతులైయున్నారు. మీ

కుటుంబాలు మీకు వ్యతిరేకంగా తిరుగవచ్చు, అయితే యిప్పుడు మీరు దేవుని కుటుంబంలో ఉన్నారు. మీరు మీ ఉద్యోగాలను పోగొట్టుకొనియుండవచ్చు, కాని మీకు యిప్పుడు అంతకంటె ఎక్కువైన పిలుపు ఉంది. మీరు చినిగిపోయిన దుస్తులు ధరించుకొని యుండవచ్చు, కాని నీతి వస్త్రాలచే మీరు ధరింపజేయబడ్డారు. నీ జేబులు ఖాళీ అయ్యుండవచ్చు, కాని మీ హృదయాలు నింపబడ్డాయి. మీరు శ్రమపెట్టబడుతున్నారు, మీరు యోగ్యులుగా ఎంచబడినందున ఆనందించవచ్చు.[10] మీ దేహాలు అపాయకరమైన స్థితిలో ఉండవచ్చు, కాని మీ ఆత్మలు క్షేమంగా ఉన్నాయి. మీ పేర్లు భూమిమీద దూషింపబడవచ్చు. కాని ధవళమైన మహా సింహాసనము చుట్టు మీ పేర్లు గౌరవంగా పలుకబడుతున్నాయి. మనుష్యులు మీకు వ్యతిరేకంగా ఉండవచ్చు, కాని దేవుడు మీ పక్షంగా ఉన్నాడు! "దేవుడు మీ పక్షంగా ఉన్నట్టయితే, మీకు విరోధి ఎవడు?" అని క్రీస్తు వారితో అన్నట్టు నేను ఊహించగలను (రోమా 8:31బి).

ఆత్మసంబంధమైన గుణగణాలు వారికున్నట్టు యేసు వారికి జ్ఞాపకం చేయ గోరుతున్నారు:[11] గత పాపాలనుండి వారు రక్షింపబడ్డారు (రోమా 3:25), దేవుని ఆత్మ వారికి వరముగా అనుగ్రహింపబడడం జరిగింది (అపొ. 2:38). యేసు వారి మధ్యవర్తియై ఉన్నారు (1 తిమోతి 2:5), దేవుడు వారికి తండ్రి (రోమా 1:7). వారు దేవుని కుటుంబంలో ఉన్నారు (ఎఫెసీ. 2:19), ఆయన్ను వారు ఎప్పుడైనా సమీపించవచ్చు (యాకోబు 5:13). మనశ్శాంతి వారిదే (ఫిలిప్పీ. 4:7), నిలకడగానున్న సంతోషము వారికి చెందుతుంది (1 పేతురు 3:14; 4:14). పరలోకపు నిరీక్షణయు వారిదే (కొలస్సీ. 1:5). తమ యొద్దనుండి తీసివేయబడని ఐశ్వర్యం స్ముర్నలోని క్రైస్తవులకుంది!

నిజమైన ధన సంపాదన ఏమైయుందో దాన్ని గూర్చి మనం నేర్చుకొనవలసి యుంటుంది. కొందరు ధనాన్నీ సొత్తునూ సంపాదించుకొనడానికే తమ్మును తాము అప్పగించుకొంటారు. కాని నిజంగా ప్రాముఖ్యమైనదాన్ని డబ్బు కొనలేదు: డబ్బు ఔషధాన్ని కొనగలదు, కాని ఆరోగ్యాన్ని కొనలేదు; సేవలను డబ్బు కొనగలదు, కాని అది స్నేహితులను కొనలేదు; డబ్బు ఉల్లాసపరచుతుంది, కాని ఆనందాన్ని కొనలేదు. హెబ్రీయుల రచయిత యిలా అన్నాడు: "ధనాపేక్షలేనివారై మీకు కలిగినవాటితో తృప్తిపొందియుండుడి" (హెబ్రీ. 13:5ఎ). క్రీస్తు యిలా అన్నారు, "పరలోకమందు మీకొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నము వేసి దొంగిలరు" (మత్తయి 6:20).

**హింసింపబడ్డారు (కాని దృఢంగా ఉన్నారు)**

వారి శ్రమ హింసింపబడినవారి రూపంలో వచ్చింది. రోమా సామ్రాజ్యమంతటిలో, నమ్మకమైన క్రైస్తవునికి ప్రాణము ఎక్కువ అపాయంలో ఉన్నట్టు లభ్యమయ్యే రుజువులు చూపుతున్నాయి. హింస అనే అంశాన్ని, "తాము యూదులమని చెప్పుకొనుచు, యూదులు కాక సాతాను సమాజము వారివలన నీకు కలుగు దూషణ నేనెరుగుదును"[12] అంటూ ప్రభువు పరిచయం చేశారు (9 వ.).

"తాము యూదులు కాక యూదులమని" చెప్పుకొంటారని యేసు ఎవరిని

సూచిస్తున్నారు? వీరు యేసును మెస్సీయగా అంగీకరింపని భౌతికమైన శరీర సంబంధమైన యూదులు దేవుని సంకల్పానికిని ఆయన ఉద్దేశాలకును వెలుపటివారయ్యారు.[13] ముందుగా పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు. అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు. మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యులవలన కలుగదు దేవునివలననే కలుగును (రోమా 2:28, 29).

''సాతాను సమాజమందిరమని'' అవిశ్వాసులైన యూదులు కూడుకునే స్థలం పిలువబడింది. ఎందుకంటె, క్రైస్తవులను హింసపెట్టునంతగా వారు సాతానుచే[14] ఉపయోగింపబడడానికి తమ్మును తాము అప్పగించుకున్నారు.[15]

ప్రభువైన యేసును, పౌలును ఏవి బాధించాయో, ఆలాటి శక్తివంతమైన కలయికయే స్మిర్నను హింసపెట్టినట్టుంది. పలుకుబడిగల *యూదులు* రోమా నాయకులను నేర్పుగా తమ వైపుకు మళ్లించుకొంటుండేవారు. తీర్మానించుకున్న యూదులు యేసును సిలువ వేసేలా రోమా అధిపతిని పురికొల్పారు గదా. యూదులకు తగినంత రాజకీయ పలుకుబడిగల ప్రతి పట్టణంలోను పౌలు బహుగా వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. వారు తమ యిష్టాన్ని అధికారుల ద్వారా నెరవేర్చుకున్నారు.

స్మిర్నలో, యూదులు ఉపయోగించిన హింసా విధానంలో దేవదూషణ ఒకటి (9 వ.). "దూషణ" అంటే, "మరొకని గాయపరచే ప్రయాసలో వ్యతిరేకంగా మాట్లాడుట."[16] యూదులు యేసు నామాన్ని దూషించడాన్ని యిది సూచించవచ్చు, లేదా క్రైస్తవుల పేర్లను యూదులు దూషించడం కూడ కావచ్చు. యూదులు యేసు "వ్రేలాడదీయబడినవాడు" అన్నారు (గలతీ. 3:13 చూడు), మరియు వారు క్రైస్తవులను హేళన చేశారు. "నీవు ఎలా దూషింపబడ్డావో, అపహసింపబడ్డావో, నీచంగా మాట్లాడబడ్డావో నేనెరుగుదును" అని AB అన్నది. యూదులు చేసిన దూషణలో యేసును ఆయన అనుచరులును చేర్చబడియుండవచ్చు. నీ గురించి నాకు తెలియదు గాని, ప్రజలు నన్ను గూర్చి చెడ్డగా మాట్లాడడం నాకు యిష్టముండదు!

తమ దూషణ మాటలను యూదులు ఎక్కువగా పెంచే స్థితిలో ఉన్నారు, గనుక యేసు తన వారికి యిలా అభయమిచ్చారు: "నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము. ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు ..." (9సి, 10ఎ వచనాలు). క్రైస్తవులను చెరసాల పాలు చేయునట్లు యూదులు రోమా అధికారులను కోరియుండవచ్చు, కాని ఆ కార్యము అపవాది చర్యగా ప్రభువు పేర్కొన్నారు. యూదులు అపవాది క్రియను చేయనున్నారు.

చెరలో వేయించబడే సంగతిని గూర్చి యేసు మాట్లాడుతుండగా, శ్రమపరచబడే ఉద్దేశాన్ని గూర్చి యిలా సూచించారు: "మీరు శోధింపబడునట్లు" (పరీక్షింపబడునట్లు) (10బి వ.)[17] ఎవరి విశ్వాసం బలంగా ఉందో ఎవరిది బలంగా లేదో తేల్చబడనైయుంది.

వారి శోధనలు ఎంత కాలం కొనసాగించబడతాయో కూడ యేసు సూచించారు: "పది దినములు శ్రమ కలుగును" (10సి వ.). "పది" అంటే సంపూర్తి, పూర్ణమైన, లేక శక్తి అని ప్రకటనలోని సూచనగా ముందు గమనించాం.[18] "పదిని" (10) పదిచే హెచ్చించుకొంటూ పోతుంటే (100 లేక 1000 వస్తుంది) వాటికి ఎక్కువైన ప్రాధాన్యత ఉన్నట్టు గమనించాం. ఏదియెలాగున్నా, 10వ వచనంలో 10 అనేది, తనచే అది హెచ్చింపబడింది కాదు. అది తనకు తానుగా నిలిచినది. అప్పుడది పూర్తి (సంపూర్ణమైన) హింసను, అయితే హద్దులు గల హింసను సూచిస్తుంది.[19] "అది శాశ్వతంగా కొనసాగదు"[20] అని Eugene Peterson అన్నాడు. దేవుని బిడ్డకు, కీడు తాత్కాలికమైనది (యోబు 3:17), నిత్యత్వంతో పోల్చితే సమస్యలన్నీ క్షణమాత్రముండునవే (2 కొరింథీ. 4:17; యాకోబు 4:14).

10వ వచనం చివరి భాగంలో, ప్రకటనలోని బహుగా పరిచయమైన మాటలతో వారి శ్రమను గూర్చిన కామెంట్స్‌ను యేసు తీర్మానించారు: "మరణమువరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను" (10డి వ.). సందర్భంలో "మరణమువరకు" అనే పదానికి "ప్రాణాపాయము వచ్చినను" అని అర్థం. "మరణ పర్యంతము నమ్మకముగా ఉండుము – [అంటే,] నీవు ఒకవేళ దానికొరకు చావవలసి వచ్చినా" అని AB అంది.[21]

బాధలలోనుండి తప్పిస్తానని ఈ క్రైస్తవులకు యేసు వాగ్దానం చేయలేదు; కాని, వారి బాధల గుండా ఆయన వారిని క్షేమంగా తెస్తారు. నమ్మకమైన దేవుని పిల్లలకు ప్రకటన విజయాన్ని వాగ్దానం చేసింది. అయితే శ్రమలకు వెలుపల విజయాన్ని అది వాగ్దానం చేయలేదు. వారు జయిస్తారని యేసు క్రైస్తవులకు అభయమియ్యా కోరారు. కాని వారు దాని కొరకు చావవలసి కూడ రావచ్చునని వారు గ్రహించాలని ఆయన కోరుకున్నారు!

ఈ పాఠం యొక్క ఆరంభంలో నేను వేసిన ప్రశ్నకు జవాబు చెప్పడానికి యిప్పుడు మనం సిద్ధంగా ఉన్నాం: ఏ విషయంలోను వారిపై ప్రభువు నేరం మోపకుండడానికి స్ముర్న, ఫిలదెల్ఫియ స్థానిక సంఘాలలో ఉమ్మడియైయున్న సంగతేమి? స్ముర్న సంఘాన్ని గూర్చి మనం నేర్చుకున్న పరిస్థితిని మనసునందుంచుకొని, ఫిలదెల్ఫియ సంఘపు ఉత్తరాన్ని ముందుగా వీక్షించుదాం:

> యూదులు కాకయే తాము యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని రప్పించెదను; వారు వచ్చి నీ పాదముల యెదుట పడి నమస్కారముచేసి, ఇదిగో, నేను నిన్ను ప్రేమించితినని తెలిసికొనునట్లు చేసెదను. నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటిమీదికి రాబోవు శోధన కాలములో నేనును నిన్ను కాపాడెదను (3:9, 10).

ఈ స్థానిక సంఘాలకు ఉమ్మడిగానున్న సంగతేమంటే – వారు హింసింపబడ్డారు – కేవలం హింసింపబడడం మాత్రమే కాదు, కాని వారి జీవితాలను బాధాకరంగా చేయడానికి గాను ద్వేష బుద్ధిగల యూదులు తమకు లభ్యమైన ప్రతి విధానాన్ని వినియోగించుకున్నారు.

ఈ రెండు స్థానిక సంఘాలు హింసింపబడడానికిని, వాటిలోని ఎక్కువ మంది సభ్యులు ప్రభువు యొక్క అంగీకారాన్ని పొందడానికిని మధ్యగల సంబంధమేమి? ఇక్కడ ఆ లింకు ఉంది: చెట్లనుండి ఎండిన కొమ్మలను తుఫాను విరిచివేసినట్టును, కొలిమి

మడ్డిని కాల్చివేసినట్టును, హింస సంఘాన్ని పవిత్రపరచుతుంది. పరీక్షింపబడే కాలంలో, స్వనీతిపరులలోనుండి నీతిమంతులు వేరుచేయబడతారు; భయస్తులలోనుండి నమ్మకమైనవారు వేరుచేయబడతారు. "హింసింపబడిన క్రీస్తు సంఘము పవిత్రమైన క్రీస్తు సంఘమైయుంది. [మరోవైపు] ఆదరణపొందిన క్రీస్తు సంఘము ఎల్లవేళల అపవిత్రంగా ఉండే క్రీస్తు సంఘమైయుంటుందని" G. Campbell Morgan వ్రాశాడు.[22]

హింసింపబడడం ఎవరికీ యిష్టముండదు. "మనము సంపూర్ణభక్తియు మాన్యతయు కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము, ... రాజులకొరకును అధికారు లందరికొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతా స్తుతులును చేయవలెనని" పౌలు హెచ్చరించాడు (1 తిమోతి 2:1, 2). తరువాత, "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది" అని అతడు చేర్చాడు (1 తిమోతి 2:3). అదే సమయంలో, హింసయే సంఘానికి సంభవించే బహు చెడ్డ కార్యమని మనం తలంచకూడదు. శరీరాన్ని పవిత్రపరచడానికి దేవుడు దానిని ఉపయోగించుకోగలడు.

పౌలు చేసిన మరో ప్రతిపాదనను కూడ ఆలోచింపవలసియుంది: "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12). మనకు ఎదురయ్యే బాధలు స్ముర్నలోని క్రైస్తవులు ఎదుర్కొన్న బాధలే కావలసిన అవసరం లేదు. కాని నీవు నమ్మకస్థుడవైయుంటే, శ్రమలు వస్తాయని పౌలు హెచ్చరిక చేశాడు. నా మనస్సు నలభై సంవత్సరాల వెనుకకు వెళ్లుతుంది. అప్పుడు నేను ఫుల్‌టైమ్ సేవలోనికి దిగాను. తన మనస్సాక్షికి విరోధంగా పని చేయవలసినట్టు బలవంతపెట్టే ఒక కంపెనీలో మా సభ్యుల్లో ఒకరు పని చేస్తుండేవారు. అలా చేయడానికి అతడు నిరాకరించాడు. తత్ఫలితంగా, సంవత్సరం వెంట సంవత్సరం ప్రమోషన్ లేకుండనే నిలిపివేయబడ్డాడు. అయినప్పటికిని, తన విశ్వాసం పట్ల నమ్మకంగా కొనసాగాడు, యిప్పటికి అతడు ప్రభువునకు నమ్మకంగా ఉన్నాడు. అదే పరిస్థితిని ఎదుర్కొన్న మరో సభ్యుడున్నాడు. "నా ఉద్యోగం నిలబెట్టుకోవాలంటే నేను ఈ పనులు చేయక తప్పదు, నా కుటుంబాన్ని పోషించాలని దేవుడు నానుండి ఎదురు చూస్తాడు" అనే రీజనింగ్‌లో వెళ్లాడు. ఒత్తిడులకు లోనై అతడు తన వ్యాపారంలో వర్ధిల్లాడు. నాకు తెలిసినంతవరకు, అనేక సంవత్సరాలుగా అతడు ప్రభువునకు నమ్మకస్థుడు కాకయే కొనసాగాడు.

స్వపరీక్ష అవసరమైయుంటుంది. మన జీవితాల్లో ఏ విధమైన హింస లేకున్నట్టయితే, మనం మన విశ్వాస విషయంలో రాజీపడినవారమై మన నమ్మకాలను దాచుకున్నవారమై యుండే అవకాశముంది.

## ఆదరణ (2:11)

ఈ ఉత్తరం ఆదరణ సందేశంతో ముగించబడుతుంది (11 వ.). వారి మార్గంలో కష్టాలున్నాయని కేవలం స్ముర్నలోని క్రైస్తవులకు తెలియపరచడానికే యేసు ఈ ఉత్తరాన్ని పంపలేదు. అయితే, తమకు ఎదురు కానున్న పరిస్థితిపై జయము పొందేలా వారిని ఆదరించి బలపరచాలని ఆయన కోరుకున్నారు.

ఇంతకు ముందే ఆయన వారికి ఎక్కువ ఆదరణ యిచ్చియున్నారు. మరణం మీద తాను అధికారియైయున్నట్టు ఆయన వారికి నొక్కి చెప్పారు (2:8). "నీకున్న సమస్యలను నేను ఎరుగుదును, గ్రహించాను" అన్నట్టు ఆయన పలికారు (2:9 చూడు). వారి శ్రమకు హద్దు ఉందని ఆయన నొక్కి పలికారు (2:10ఎ).

ఒక ప్రత్యేకమైన వాగ్దానం ఆయన వారికి చేసింది ఏమంటే – "మరణమువరకు వారు నమ్మకంగా" ఉంటే, వారికి "జీవకిరీట" మిస్తానన్నారు (2:10బి).[23] "కిరీటము" అని తర్జుమా చేయబడిన పదం *stephanos*. "కిరీటము" అనేదానికి మరొక పదం *diadem* – ఇది రాజకీయ మకుటం, ఏలుబడి చేసే కిరీటం. దీనికి భిన్నంగా *stephanos* అనేది విజయ కిరీటం. విజయం సాధించిన క్రీడాకారుల తలలపై పెట్టే (రీత్) మాలకట్టు.[24] యేసు వాగ్దానంలో అది జీవముతో కూడినదై ఉంది – నిత్య జీవం. విగ్రహ సంబంధమైన యాజకులకు కిరీటము యివ్వబడవచ్చు అవి త్వరగా నశించిపోతాయి. కాని నమ్మకస్థులైన క్రైస్తవులకు ఎన్నడూ వాడబారని నిత్య మకుటములు యివ్వబడతాయి!

11వ వచనంలో, ఈ వాగ్దానంతో యేసు తన మాటలను వెల్లడి చేశారు: "జయించు వాడు రెండవ మరణమువలన ఏ హాని యుచెందడు[25]" (11బి వ.; 20:6 కూడ చూడు). "రెండవ మరణము" ప్రకటన అంతమువైపు సూచిస్తుంది. యోహాను తీర్పును చిత్రించిన తరువాత, యిలా సూచించాడు: "మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్ని గుండములో పడవేయబడును" (20:14, 15; 21:8 చూడు). "రెండవ మరణము" అనేది నరకములో దేవునినుండి నిరంతరం ఎడబాటుగుట![26]



**అగ్ని గుండము**
**(20:14, 15; 21:8)**

తమ విశ్వాసము కొరకు వారు చనిపోయిన యెడల, స్ముర్నలోని క్రైస్తవులు కలతచెంద నవసరముండదు, ఎందుకంటే యేసు వారిని లేపగలరు లేపుతారు కూడ. వారు అక్కర చూపవలసింది రెండవ మరణంను గూర్చి మాత్రమే (లూకా 12:4, 5 చూడు). వారు నమ్మకస్థులై నిలిచియున్నట్టయితే, "రెండవ మరణమువలన వారు ఏ హానియు చెందరు" (11బి వ.)!

మన ప్రాణాల విషయంలో మన విశ్వాసాన్ని బట్టి భయపడనక్కర లేని మనం స్ముర్న క్రైస్తవులతో ప్రభువు చెప్పిన మాటలను పూర్ణంగా అభినందించలేం. ప్రకటన రచనను వెంబడించిన కలవరపరచు దినాల్లో, ఆ మాటలు వారి శక్తికి మూలమైయుండేవి. ఈ ఉత్తరాలు ఎంత ఆచరణ యోగ్యమైనవో నొక్కి చెప్పడానికి గాను ఈ క్రైస్తవులు దేనిగుండా వెళ్లవలసి వచ్చిందో సాధారణంగాను, వారి నాయకులలో ఒకడైన పాలికార్పు ఏమి అనుభవించవలసి వచ్చిందో ప్రత్యేకంగాను క్లుప్తంగా మీతో పంచుకోగోరుతున్నాను.

మొదటి శతాబ్దపు సంఘ చరిత్రకారుడైన ఇసూబియస్ – స్ముర్నలోని క్రైస్తవులు ఎలా ట్రీట్ చేయబడ్డారో యిలా వివరించాడు:

... వారు కొరడాలచే చీల్చబడుతుండగా చుట్టు నిలిచి చూచినవారు వారి రక్త నాళాలను కప్పిన మాంసము వలచుకొంటూ వస్తున్నందుకు ఆశ్చర్యపడిపోయేవారు. ... అది దృష్టికి కానవచ్చేది. నేలమీద పరచిన శంకు గవ్వలమీద వారిని పండబెట్టేవారు. ఆ శంకు మొనలు శూలాలవలె పొదునుగా ఉండేవి. ప్రతి విధమైన శిక్ష హింసగుండా వెళ్లిన మీదట, చివరికి అడవి మృగాలకు ఆహారంగా పడవేయబడేవారు.[27]

ఆ కాలంలో, వృద్ధుడైన పాలికార్పును క్రైస్తవులు దాచ ప్రయత్నించారట, కాని ఆ వృద్ధుడు ఎక్కడున్నాడో తెలుపుమని ఒక బాలుని చావ బాదారట. వారు పాలికార్పు కొరకు వచ్చినప్పుడు, తన్ను బంధించ వచ్చినవారికి భోజనం ఏర్పాటు చేసి, వారు విందు ఆరగించుచుండగా, అతడు ప్రార్థించ వెళ్లాడు. చివరిగా, రక్త పిపాసతో కూడిన జనములో యూదులు కూడియుండగా – అతడు అక్కడికి తోడుకొని రాబడ్డాడు.

"కైసరు జ్ఞానాతిశయమును బట్టి ప్రమాణము చేయుము ... క్రీస్తును దూషించుము, నేను నిన్ను విడిపించుతానని" అధికారి (ప్రొ కౌన్సిల్) అతని కోరాడు. అందుకు పాలికార్పు యిలా బదులిచ్చాడు: "ఎనభై ఆరు సంవత్సరాలు నేను ఆయనను సేవించాను, ఆయన నాకు ఎన్నడూ కీడు చేసినవాడు కాడు, నన్ను రక్షించిన నా రాజును నేనెలా దూషించగలను?"

అడవి మృగాలతోను, అగ్నితోను ఆ అధికారి (ప్రో కౌన్సిల్) అతని భయపెట్ట చూచినప్పుడు, ఆ వృద్ధుడు యిలా బదులిచ్చాడు, "నీవు నన్ను భయపెట్టే అగ్ని కొంచెంసేపు మండి ఆరిపోతుంది. రాబోయే తీర్పును గూర్చి నీకేమియు తెలియదు. దుష్టులకొరకు నిత్య అగ్నియొక్క శిక్ష భద్రం చేయబడింది. నీవు ఆలస్యం చేసేది ఎందుకు? నీవు ఏమి కోరుకుంటావో దాన్ని తెచ్చుకో."

అరుస్తున్న మూక, యూదులచే నడిపింపబడినదై ఆ వృద్ధ క్రైస్తవుని సజీవ దహనం చేయడానికి గాను అవసరమైన కట్టెలు సమకూర్చడానికి చెదరి వెళ్లారు. శవ దహనమునకై చేర్చబడిన కట్టెల రాశిపై అతనిని పెట్టక ముందు కొరతకు మేకులతో కొట్టారు, అయితే అతడిలా అన్నాడు, "... ఈ అగ్నిని భరించడానికి నాకు శక్తినొసంగువాడే, ఆ పేర్చినవాటిపై కదలకుండ నిలిచియుండ బలమిస్తాడు." ఆ కొరత చుట్టు తన చేతులను రెండింటిని గట్టిగా పట్టుకొని ప్రార్థించాడు. "ఆమేన్" అన్న తరువాత అతనిని చంపేవారు నిప్పు అంటించారు. "రెండవ మరణమువలన ఏ హానియు పొందననే" నిశ్చయతతో పాలికార్పు చనిపోయాడు.[28]

## ముగింపు

మరోసారి, వ్యక్తిగతమైన వర్తింపు చేసికోవాలని ప్రభువు మనలను కోరుతున్నారు. "సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక" అని ఆయన కొనసాగించి తెలుపుతున్నారు (2:11ఎ). Henry Ward Beecher ఒకప్పుడిలా అన్నాడు, "ఆ ప్రాంతంలోని సంఘాలన్నీ బట్టతల పాపులతో చిలకరించబడ్డాయి. వారి తల వెంట్రుకలు వారిని దృష్టించి చేసిన లెక్కలేనన్ని ప్రసంగాల తాకిడికి రాలిపోయాయి. తమ వెనుక కూర్చుండిన మనిషికి తగిలాయి."[29]

ప్రతి స్థానిక సంఘం వ్యక్తిగతమైన వర్తింపు చేసికోవలసియుంటుంది. క్రీస్తు ప్రభువు కారణం కొరకు ప్రతి వ్యక్తి సమర్పణ కలిగి బ్రతికేలా ప్రతి సంఘ నాయకుల గురియై ఉండాలి, పైగా, ప్రతి వ్యక్తి వ్యక్తిగతమైన వర్తింపు చేసికోవాలి. మనలో ప్రతి ఒక్కరు ఈ క్రింద పేర్కొనబడిన ప్రశ్నలను అడుగుకోవాలి: "నేను ప్రభువునకు నిజంగా నమ్మకంగా ఉన్నానా?"; "నా విశ్వాసం కొరకు నేను చావనిష్టపడుతున్నానా?"; "నేను ఈ రోజే చావవలసి వస్తే, నేను జీవ కిరీటాన్ని పొందుతానా?"

నిజంగా ప్రాముఖ్యమైనవాటి విషయంలో మనలో ప్రతి ఒక్కరు ధనవంతులైయుండే అవకాశమున్నట్టు స్ముర్న ఉత్తరం నొక్కి చెప్తుతుంది. లోకం తీసివేయలేని ధనం నీవు కలిగియున్నట్టయితే, యేసును సేవించడానికి నేడే తీర్మానించుకో![30]

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

("ధనముగల పేద సంఘం") అని లవొదికయ సంఘాన్ని పిలిచి, "పేదదై ధనముగల సంఘం" అని స్ముర్నకు పేరు పెట్టాను. "శ్రమపడుతున్న పరిశుద్ధులు," "శ్రమ ఎదురైనప్పుడు," "బాధింపబడడానికి సిద్ధపడు" లేదా "మరణ ఛాయ క్రిందనున్న సంఘం" అంటూ అనేకమంది సువార్తికులు స్ముర్న సంఘపు శ్రమలను ప్రధానంగా చూపగోరారు.

ఈ పాఠం శ్రమ అనే చర్చనీయాంశం చుట్టు నిర్మించవచ్చు: (1) "శ్రమ యొక్క విలువ," (2) "ఎలా శ్రమపడాలో నేర్చుకోవాలి." రెండవ పాయింటు క్రింద ఈ అంశాలన్నీ (9వ వచనంనుండి) చర్చించవచ్చు: "బాధపై ఎలా జయమొందాలి," "పేదరికం మీద ఎలా జయం పొందాలి," "దూషణను ఎలా జయించాలి."

---

సూచనలు

[1]తీర్పు తీర్చే ప్రతిపాదనగా యిది ఉద్దేశింపబడలేదు, కాని ఫలము యొక్క రిపోర్టు (మత్తయి 7:16). [2]"ఆసియాలోని ఏడు సంఘాలు మరియు పత్మాసు ద్వీపం" యొక్క పటం చూడు. [3]ఈ పట్టణంలో నేటికి చెప్పుకోదగినంత యూదుల జనాభా ఉంది. [4]ఈ ఏడు పట్టణాల స్థలాల్లో బస్తీలు యింకా ఉన్నాయి. స్ముర్న/ఇజ్మీర్ మాత్రమే ప్రాముఖ్యమైన పట్టణంగా నిలిచియుంది. [5]అగోరానుండి విగ్రహాలు ఇజ్మీర్‌లోని పురావస్తు మ్యూజియంలో ఉన్నాయి. [6]పాలికార్పును "స్ముర్న బిషప్పని" నేటి రచయితలు పేర్కొన యిష్టపడుతున్నారు; ఆది శతాబ్దాలలో బహువచనంలోని పెద్దలచే స్థానిక సంఘాలు పర్యవేక్షించబడ్డాయి. వారు అధ్యక్షులని, కాపరులని పిలువబడ్డారు (అపొ. 20:17, 28). స్ముర్న సంఘపు పెద్దలలో పాలికార్పు ఒకడైయుండవచ్చు. [7]KJVలో ప్రతి ఉత్తరం యొక్క బాడి "నీ క్రియలను నేనెరుగుదును" అనే మాటలతో ఆరంభింపబడింది. గ్రీకులో, ఈ మాటలు కొన్ని ఉత్తరాల్లో బాడి మొదట్లో ఉన్నాయి కాని అన్నిటిలో కాదు. [8]"దారిద్ర్యత" అనే పదం గ్రీకులో అలాగే ఉంది – నిత్యావసరతలకు కూడ "లోటు కలిగి" ఉండడం. [9]తరచుగా క్రైస్తవుల ఆస్తులు దోచబడ్డాయి. వారు తమ ఆస్తులు కలిగి యుండినప్పుడు సయితం, సంత వీధులలో వారు కొనే, అమ్మే అవకాశాలు లేక యున్నారు. [10]మత్తయి 5:10–12 చూడు.

[11]యాకోబు 2:5 చూడు. [12]అపవాది పేర్లలో "సాతాను" అనేది ఒకటి. అంటే, "అపవాదము" అని అర్థం కాదు. యోహాను దినాల్లో క్రైస్తవులను అవమానంగా మాట్లాడినవారి వెనుక అసలు అపవాదకుడున్నాడు. [13]ఏదో ఒక భావంలో, భౌతికమైన యూదులు యింకా దేవుని ప్రత్యేకమైన జనాంగమేయని, దేవుడు వారికి ప్రత్యేకమైన స్థానం యిస్తాడని వెయ్యేండ్ల పరిపాలనా వాదులు నమ్ముతారు. క్రొత్త నిబంధనలో, అబ్రాహాము భౌతిక సంతానానికి ఏలాటి ప్రాధాన్యత యివ్వబడలేదు.

కాని, దేవుని ప్రత్యేకమైన అక్కర ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలుతోనే ఉంది – సువార్తకు విధేయులగుట ద్వారా దేవుని సంకల్పంలోను ఆయన ఉద్దేశాలలో తమ్మును తాము పెట్టుకునేవారు. (గలతీ. 3:26–29 చూడు.) సకల జనులను ప్రేమించినట్టే దేవుడు యూదులను కూడ ప్రేమిస్తాడు. నేడు ఎవరిని రక్షించేదానికి భిన్నంగా మాత్రం ఆయన వారిని రక్షించడు (అపొ. 10:34, 35); వారు యేసునందు నమ్మికయుంచి ఆయనకు లోబడవలసిందే (యోహాను 8:21; మత్తయి 7:13, 14). [14]అబ్రాహాము సంతానమని చెప్పుకొన్న యూదులు సర్ప సంతానమై ఉండినట్టు యేసు వారితో అన్నారు (యోహాను 8:39–47). [15]సాతాను "వెలుగు దూత" వేషంలో కన్పించగలడు (2 కొరింథీ. 11:14). వానికి వాని సమాజ మందిరాలు, సంఘాలు కూడ ఉన్నాయి, వానికి ప్రవక్తలు, ప్రకటించువారు ఉన్నారు. తన పని జరిగించుకొనగోరినప్పుడు లేఖనాన్ని కూడ వాడు కోట్ చేస్తాడు (మత్తయి 4:6). గనుక, "ఆ ఆత్మ దేవునినుండి కలిగిందో లేదో మనం పరీక్షించవలసి యుంది; ఎందుకంటే అనేకమంది అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెడలియున్నారు" (1 యోహాను 4:1). [16]NIVలో "slander" అని ఉంది. [17]శ్రమలో విలువను కనుగొనవచ్చు. యాకోబు 1:2–4, 1 పేతురు 1:6–9లను చదువు. [18]"ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అనే పాఠం చూడు. [19]"పది దినములు" అనేది అలంకారంగా చెప్పబడింది ఎందుకంటె (1) అక్షరార్థమైన దినాలు ఏ శ్రమయు కొనసాగడం సహజం కాదు, (2) ఏ శ్రమయైన కేవలం పది దినాలే కొనసాగనవసరం లేదు, (3) అక్షరార్థమైనదనే రుజువు లేకుంటే, ప్రకటనలో అది అలంకారంగానే ఉపయోగించబడియుంటుంది. "పది దినాల" కాలం ఎంతయైనా, 2:10లోని సందేశాన్ని అది మార్చదు. [20]Eugene H. Peterson, *The Message: New Testament With Psalms and Proverbs* (Colorado Springs, Colo.: NavPress Publishing Group, 1995), 611.

[21]ఈ మాటలు నేను చదువునప్పుడెల్ల ఆది క్రైస్తవులు అనుభవించిన శ్రమలను కొన్నిసార్లు నేను అనుభవించే అసౌకర్యాలతో పోల్చి చూచుకుంటాను – నేను నా ఫిర్యాదుల విషయమై సిగ్గుపడతాను. [22]Quoted in Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 571లో కోట్ చేయబడింది. [23]దాదాపు ఈలాటి ప్రతిపాదన చేసే యితర లేఖనాలు యాకోబు 1:12; 1 కొరింథీ. 9:25; 2 తిమోతి 4:8; 1 పేతురు 5:4. [24]దాన్ని పొందినవారిని ఘనపరచడానికి *stephanos* అనేది యితర పరిస్థితులలో కూడ ఉపయోగించబడింది. [25]ఆది భాషలో రెండు వ్యతిరేక పదాలు ఉపయోగించబడ్డాయి. ప్రభువు ఏమి చెప్పినట్టుందంటే – "జయించువాడు బహు నిశ్చయముగా … ఏ హానియు చెందడు." [26]మరణమంటే – "ఎడబాటు" అని నిర్వసింపవచ్చు. భౌతిక మరణం శరీరంనుండి ఆత్మ వేరుచేయబడుట (యాకోబు 2:26). పాపమును బట్టి దేవునినుండి నరుడు ఎడబాటౌట ఆత్మ సంబంధమైన మరణం (యెషయా 59:1, 2). రెండవ మరణం దేవునినుండి శాశ్వతంగా దూరమగుట (2 థెస్స. 1:9). [27]Eusebius *Ecclesiastical History* 3.15. [28]Ibid. [29]Quoted in William Barclay, *Letters to the Seven Churches* (Philadelphia: Westminster Press, 1957), 28. [30]ఈ పాఠం ప్రయోగంగా ఉపయోగించితే, నమ్మకస్థులు కాని క్రైస్తవులు పునరుద్ధరింపబడడానికి ప్రోత్సహించు (గలతీ. 6:1; అపొ. 8:22; యాకోబు 5:16), దూరస్థులైన పాపులు బాప్తిస్మం పొందేలా (మార్కు 16:15, 16). (దూరస్థులైన పాపులు దేవునితో ఎన్నడూ నిబంధన సంబంధం లేనివారు [ఎఫెసీ. 2:12, 19 చూడు] – అంటే, క్రైస్తవులు కానివారు.)

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఏడింటిలో రెండు స్థానిక సంఘాలపై నేరం మోపబడినందున నీకు ఆశ్చర్యంగా ఉందా? నీవు పని చేసి ఆరాధించే స్థానిక సంఘానికి ప్రభువు ఉత్తరం వ్రాస్తే, అందులో గద్దింపు ఏదైనా ఉంటుందా?
2. స్ముర్న సంఘాన్ని గూర్చి మనకేమి తెలుసు? ఆది దస్తావేజుల ప్రకారం, అక్కడున్న నాయకులలో ఒకడు ఎవరు?
3. "శ్రమ" అనే మాటకు అర్థమేమి? జీవితంలో మనం క్రిందికి "అణచబడే" కొన్ని మార్గాలను పేర్కొనుము.
4. ధనవంతులకంటె పేదలు సువార్తకు ఎక్కువ అంగీకారం చూపువారై

ఉంటారా? ఎందుకు?

5. "ధనముగల పేద సంఘము" అని ఈ పాఠం ఎందుకు పిలువబడింది? ఏ విషయంలో స్ముర్న క్రైస్తవులు ధనవంతులైయున్నారు? నీవు క్రైస్తవుడవైతే, నీవు ధనవంతుడవని ఫీలౌతావా?
6. జీవిత అవసరతలకు డబ్బు కావాలని మనలో ఎక్కువ మంది అంగీకరిస్తారు; అయినా, ప్రాముఖ్యమైన దాన్ని డబ్బు కొనలేదంటే అంగీకరిస్తారా?
7. యూదులు కాకయే యూదులమని చెప్పుకునేవారెవరు? భౌతికమైన, శరీర సంబంధులైన యూదులు యింకను దేవుని ప్రత్యేకమైన జనులేనా?
8. "సాతాను యొక్క సమాజ మందిరమేది?" అపవాది కొన్నిసార్లు మతస్థుల ద్వారా పని చేస్తాడా?
9. "దూషణ" అనే మాటకు అర్థమేమి? నీవు క్రైస్తవుడవైనందుకు నీవెప్పుడైనా దూషణపాలయ్యావా?
10. ఈ పాఠం ప్రకారం, "పది దినముల"వరకు (మాత్రమే) కొనసాగే హింస యొక్క ప్రాముఖ్యత ఏమి?
11. "మరణమువరకు నమ్మకముగా" ఉండడమనేదానికి పూర్తి అర్థమేమి? మనం హతసాక్షులం కాకపోయినా, మన మరణ దినంవరకు నమ్మకంగా ఉండడం అవసరమేనా?
12. స్ముర్న, ఫిలదెల్ఫియ సంఘాలకు ఉమ్మడిగానున్న విషయమేమి? వారు ఏ విధమైన తప్పు మోపబడకుండునట్టు అది ఎలా ప్రతిఫలించింది? హింస సంఘం మీద ఎలాటి ప్రభావాన్ని కనుపర్చుతుంది?
13. హింసకొరకు ప్రార్థించుడని పౌలు మనకు తెలిపాడా? 1 తిమోతి 2:1–3లో దేనికొరకు ప్రార్థించుడని అతడు తెలిపాడు? హింస ఏర్పడినప్పుడు, మన స్వభావం ఎలాగుండాలి?
14. 2 తిమోతి 3:12 ప్రకారం, మనం హింసింపబడకయేపోతే, అది దేన్ని సూచింపవచ్చు?
15. రెండవ మరణమేది? అయితే "మొదటి మరణమేది"? మొదటి మరణం కంటె రెండవ మరణానికి మనం ఎందుకు భయపడాలి?